


తెలుగు దినపత్రిక

# వార్త నిర్భయం

సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!

www.vaarhtanirbhayam.com

ఎడిటర్ కాడేపోగు అశోక్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ



తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 116 చీఫ్ ఎడిటర్: కాడేపోగు అశోక్ పేజిలు : 04, వెల రూ. 4రూ/ మంగళవారం- 24 - మార్చి - 2026

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,

## ప్రభుత్వ అధినేతగా మోదీ రికార్డ్.. అభినందించిన చంద్రబాబు, పవన్, జగన్



- భారత ప్రధానిగా మొత్తం 8,931 రోజులు నిరంతరాయంగా ప్రభుత్వ అధినేతగా సేవలు అందించడంపై ప్రధానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
- 'ఆయన ప్రస్థానం కేవలం పదవీకాలానికి సంబంధించింది కాదు. ఇది తిరుగులేని సంకల్పం, అలుపెరగని అంకితభావం,

ఢిల్లీ : భారతదేశంలో ప్రభుత్వ అధినేతగా సుదీర్ఘకాలం పనిచేసిన వ్యక్తిగా ప్రధాని నరేంద్ర మోదీ చారిత్రాత్మక రికార్డు

## రైతు రుణమాఫీ ప్రతిపాదన కేంద్రం పరిశీలనలో లేదు

- పార్లమెంటుకు చెప్పిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- రైతుల ఆర్థిక పరిస్థితులను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని వెల్లడి



ఢిల్లీ : రైతులకు పూర్తి రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం పార్లమెంటులో వెల్లడించారు. అయితే, రైతుల ఆర్థిక పరిస్థితులను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని, వాటిలో కిసాన్ క్రెడిట్ కార్డ్ (కేసీసీ) ద్వారా సకాలంలో తగినంత రుణం అందించడం కూడా ఉందన్నారు. ఈ కేసీసీ కింద రూ. 3 లక్షల వరకు పంట రుణాన్ని రాయితీ వడ్డీ రేట్లకు అందిస్తున్నామని తెలిపారు. సవరించిన వడ్డీ రాయితీ పథకం (ఎంఐఎస్ఎస్) కింద సకాలంలో తిరిగి చెల్లిస్తే అదనపు ప్రోత్సాహకాలు కూడా ఇస్తున్నామని గుర్తు చేశారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) జారీ చేసిన ప్రాధాన్య రంగ రుణాల మార్గదర్శకాల ప్రకారం అనుబంధ కార్యకలాపాల రుణాలతో సహా, పూచీకత్తు లేని స్వల్పకాలిక వ్యవసాయ రుణాలను రూ. 1.60 లక్షల నుంచి రూ. 2 లక్షలకు ప్రభుత్వం పెంచిందన్నారు. అలాగే వ్యవసాయంతో సహా ఆర్థిక వ్యవస్థలోని మిగతా..2లో

## 5 రోజులు దాడులు చేయబోమని ట్రంప్ కీలక ప్రకటన

- ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై 5 రోజుల వరకూ దాడులు చేయం : ట్రంప్
- ఇంధన మౌలిక వసతులపై దాడులను ఐదు రోజుల పాటు నిలిపివేయాలని సైన్యానికి ఆదేశాలు జారీ చేశారు.

### వార్నింగ్ లకు భయపడిపోయారని ఇరాన్ ఎద్దేవా



ఢిల్లీ : ఇరాన్‌పై దాడులకు సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. హర్మూజ్ జలసంధిని తెరవాలంటూ ఇరాన్‌కు విధించిన 48 గంటల గడువుపై వెనక్కి తగ్గారు. రెండ్రోజులుగా ఇరాన్‌తో చర్చలు ఫలవంతంగా జరగడంతో దాడులను విద్యుత్, ఇంధన సదుపాయాలపై దాడులను ఐదు రోజులు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయంపై స్పందించిన ఇరాన్ ట్రంప్ భయపడ్డారని ఎద్దేవా చేసింది. తాము ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎలాంటి చర్చలు జరపలేదని స్పష్టంచేసింది. మిగతా..2లో

## ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా ఇస్తున్నారు: హరీశ్ రావు ఆగ్రహం



- బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఒక్క సీజన్‌కే ఇస్తున్నారని ఆరోపించారు.
- ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని విమర్శించారు.

హైదరాబాద్: ఏవైనా ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. బడ్జెట్‌పై చర్చ

## హైదరాబాద్ ను మూడు ప్రత్యేక జోన్లుగా విభజిస్తున్నాం

- హైదరాబాద్ నగరాన్ని అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.
- నగరంలోని కాలుష్యాన్ని తగ్గించేందుకు ఓఆర్ఆర్ లోపల ఉన్న పరిశ్రమలన్నింటినీ వెలుపలికి తరలిస్తామని ఆయన స్పష్టం చేశారు.
- త్వరలోనే మరో 76 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరిస్తామని భరోసా ఇచ్చారు.



పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా హైదరాబాద్ నగరాన్ని అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. శాసనమండలిలో అభివృద్ధిపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగరాన్ని మూడు ప్రత్యేక జోన్లుగా విభజిస్తున్నట్లు వెల్లడించారు. క్యూర్, ప్యూర్, రేర్ విభాగాలుగా ఈ ప్రణాళిక సాగనుంది. నగరంలోని కాలుష్యాన్ని తగ్గించేందుకు ఓఆర్ఆర్ లోపల ఉన్న పరిశ్రమలన్నింటినీ వెలుపలికి తరలిస్తామని ఆయన స్పష్టం చేశారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించడమే లక్ష్యంగా అండర్‌పాస్‌లు, సర్వీస్ రోడ్లు మరియు భారీ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు సీఎం తెలిపారు. ముఖ్యంగా శామీర్‌పేట, మేడ్చల్ వైపు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రత్యేక కారిడార్లు నిర్మిస్తామని, దీని కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలతో మాట్లాడి భూసేకరణ చేస్తున్నామని పేర్కొన్నారు. మిగతా..2లో

## అసెంబ్లీ వేదికగా ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పిన మల్లు భట్టి విక్రమార్క

- గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన మూడు డీఏ బకాయిలను తమ ప్రభుత్వం త్వరలోనే క్లియర్ చేయబోతున్నట్లు ప్రకటించారు.
- ఉద్యోగులకు చెల్లించాల్సిన వాటానే రూ. 4,571 కోట్లు ఉందని భట్టి విక్రమార్క వివరించారు.
- తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని, అలాగే ఉద్యోగుల కోసం క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కూడా అందజేశామని గుర్తుచేశారు.



హైదరాబాద్: తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న డీఏ బకాయిల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు స్పష్టతనిచ్చింది. అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన మూడు డీఏ బకాయిలను తమ ప్రభుత్వం త్వరలోనే క్లియర్ చేయబోతున్నట్లు ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు రూ. 40 వేల కోట్లకు పైగా బిల్లులను పెండింగ్‌లో పెట్టిందని, అందులో ఉద్యోగులకు చెల్లించాల్సిన వాటానే రూ. 4,571 కోట్లు ఉందని భట్టి విక్రమార్క వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో మిగతా..2లో

## ఏపీపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు..



రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ ఏర్పాటు చేయనున్న భారీ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన జరిగింది.

అమరావతి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ ఏర్పాటు చేయనున్న భారీ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన జరిగింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద రాజయ్యపేటలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో, లక్ష మందికి ఉపాధి కల్పించే ఈ ప్రాజెక్టును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. మిగతా..2లో

## ట్రంప్‌తో మేం చర్చలు జరపలేదు... చమురు ధరల తగ్గింపు కోసమే ఈ నాటకాలు



చమురు ధరల తగ్గింపు కోసమే ఈ నాటకాలు అని విమర్శించింది.

యుద్ధ నివారణ కోసం గల్ఫ్ దేశాలు చొరవ తీసుకున్నాయని, అయితే తాము చర్చల ప్రతిపాదను తిరస్కరించామని ఇరాన్ స్పష్టం చేసింది.

ఢిల్లీ :అమెరికా, ఇరాన్ మధ్య మరోసారి మాటల యుద్ధం మొదలైంది. ఇరాన్‌పై సైనిక దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించగా, ఆ ప్రకటనను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ట్రంప్‌తో తాము ఎలాంటి చర్చలూ జరపలేదని, తమ హెచ్చరికలతోనే ఆయన వెనక్కి తగ్గారని స్పష్టం చేసింది. చమురు ధరల తగ్గింపు కోసమే ఈ నాటకాలు అని విమర్శించింది. యుద్ధ నివారణ కోసం గల్ఫ్ దేశాలు చొరవ తీసుకున్నాయని, అయితే తాము చర్చల ప్రతిపాదను తిరస్కరించామని ఇరాన్ స్పష్టం చేసింది. అసలు చొరవ తీసుకోవాల్సిందీ, యుద్ధ విరమణ ప్రతిపాదన చేయాల్సిందీ యుద్ధం ప్రారంభించిన దేశం (ఇజ్రాయెల్) అని ఇరాన్ ఉద్ఘాటించింది. మిగతా..2లో

## ఏపీలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్...



- రూ.1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్
- రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి ఈ ప్లాంట్ కీలకం కానుంది.
- నిర్మాణ పనులు పూర్తి చేసి 2029 నుంచి ఉత్పత్తిని ప్రారంభించాలని కంపెనీ ప్రణాళికలు సిద్ధం చేసింది.

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి జిల్లా నక్కపల్లి సమీపంలోని రాజయ్యపేటలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు. రూ.1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు

## ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

### అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం




- యుద్ధం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించామన్న మంత్రి మంత్రి పార్థసారథి
- ఆయిల్ కంపెనీలు, గ్యాస్ సరఫరాదారులతో సీఎం చర్చించారని వెల్లడి
- గ్యాస్ ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశం

అమరావతి : యుద్ధం వల్ల ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎక్కడా ఇబ్బందులు పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. గ్యాస్ కొరత దృష్ట్యా ఇండక్షన్ స్టవ్ లను వాడేలా చేయాలని, కంపెనీలు వాటి ఉత్పత్తి పెంచేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి పార్థసారథి తెలిపారు. ఆర్టీజీఎస్‌లో అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారని వెల్లడించారు. పైప్ ద్వారా సరఫరా చేసే గ్యాస్ ను పెంచాలని కలెక్టర్లు, అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించినట్లు మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో ప్రజలు సిలిండర్ గ్యాస్ నుంచి పైప్డ్ గ్యాస్ కు మారేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. యుద్ధం కారణంగా ఎదురయ్యే సవాళ్లపై ప్రజలు ఎవరూ కంగారు పడాల్సిన అవసరం లేదన్నారు. మిగతా..2లో

## ఆ 30 నిమిషాల జూమ్ కాల్ ఏపీ తలరాతనే మార్చేసింది

- "2019 జనవరిలో దావోస్‌లో ఆదిత్య మిట్టల్‌ను కలవడానికి ప్రయత్నించాను.
- నేను పట్టుదలతో, ఒకవేళ మీ ప్రాజెక్టు అక్కడ కార్యరూపం దాల్చకపోతే, ఆంధ్రప్రదేశ్ మీకోసం సిద్ధంగా ఉంటుందని చెప్పాను.
- 'నాకు సంక్షేమ పథకాలు వద్దు, నా పిల్లలకు ఉద్యోగాలు కల్పించండి, చాలు' అని ఆమె చెప్పిన మాట నా ప్రయాణమంతా నన్ను వెంటాడింది.



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి జిల్లా రాజయ్యపేట వద్ద ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, ఈ ప్రాజెక్టును సాధించడం వెనుక ఉన్న సుదీర్ఘ ప్రయాణాన్ని, పట్టుదలను వివరిస్తూ భావోద్వేగ ప్రసంగం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు హెచ్.డి. కుమారస్వామి, శ్రీనివాస వర్మ, ఆర్సెలర్ మిట్టల్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, ఈ భూమిపూజ కేవలం ఒక పరిశ్రమకు శంకుస్థాపన కాదని, ఇది ఆంధ్రప్రదేశ్ పై, భారతదేశంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. మిగతా..2లో

## మొదటి పేజి తరువాయి

# ఏపీలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్... శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కుమారస్వామి

చేయనున్న ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్‌కు నేటి సాయంత్రం భూమిపూజ నిర్వహించారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి ఈ ప్లాంట్ కీలకం కానుంది. ఈ కార్యక్రమానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్సెలార్ మిట్టల్ అధినేత లక్ష్మీ మిట్టల్, కంపెనీ ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం వారు శిలాఫలకం ఆవిష్కరించారు. అంతకుముందు, స్టీల్ ప్లాంట్ నిర్మాణ నమూనాను లక్ష్మీ మిట్టల్.. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి కుమారస్వామికి వివరించారు. అనంతరం, నేతలందరూ ప్లాంట్ స్థలంలో ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను సందర్శించారు. రాజయ్యపేటలో నిర్మిస్తున్న ఈ ప్లాంట్ ద్వారా ఏడాదికి 17.8 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. నిర్మాణ పనులు పూర్తి చేసి 2029 నుంచి ఉత్పత్తిని ప్రారంభించాలని కంపెనీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ భారీ ప్రాజెక్టు రాష్ట్ర పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చగలదని అంచనా వేస్తున్నారు. దీనిద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

# ప్రభుత్వ అధినేతగా మోదీ రికార్డ్.. అభినందించిన చంద్రబాబు, పవన్, జగన్

సృష్టించారు. ఈ సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మాజీ సీఎం వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆయనకు అభినందనలు తెలిపారు. ఇక సీఎం చంద్రబాబు నాయుడు ఆదివారమే ప్రధానిని అభినందించిన విషయం తెలిసిందే. ఈ అసాధారణ మైలురాయిపై పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా మొత్తం 8,931 రోజులు నిరంతరాయంగా ప్రభుత్వ అధినేతగా సేవలు అందించడంపై ప్రధానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "ఆయన ప్రస్థానం కేవలం పదవీకాలానికి సంబంధించింది కాదు. ఇది తిరుగులేని సంకల్పం, అలుపెరగని అంకితభావం, భారత సేవకే అంకితమైన జీవితం. అట్టడుగు స్థాయి నాయకత్వం నుంచి ప్రపంచ వేదికపై దేశానికి మార్గనిర్దేశం చేసే వరకు, 'దేశమే ప్రథమం' అనే స్పష్టమైన దార్శనికతతో ఆయన పాలనను పునర్నిర్వచించారు" అని పవన్ కల్యాణ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. రెండు దశాబ్దాలకు పైగా ఆయన నాయకత్వం క్రమశిక్షణ, త్యాగం, అసమానమైన పనితీరుకు నిదర్శనమని, దేశ మౌలిక సదుపాయాల బలోపేతం, పేదల సాధికారత, డిజిటల్ విప్లవం, ప్రపంచ వేదికపై భారత్ ప్రతిష్ఠను పెంచడం వంటి అంశాలు లక్షలాది మందికి స్ఫూర్తినిస్తాయని కొనియాడారు. మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి కూడా ప్రధాని మోదీకి శుభాకాంక్షలు తెలియజేశారు. "ప్రభుత్వ అధినేతగా 8,931 రోజులు పూర్తి చేసుకుని, ప్రజాసేవలో చారిత్రక మైలురాయిని నెలకొల్పిన ప్రధాని నరేంద్ర మోదీ గారికి హృదయపూర్వక అభినందనలు. ఈ ఘనత ఒక వ్యక్తి సంకల్పానికి, దృఢచిత్తానికి నిదర్శనం. దేశ సేవలో మీకు మరింత శక్తి, ఆరోగ్యం కలగాలని కోరుకుంటున్నాను" అని జగన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అంతకుముందు సీఎం చంద్రబాబు నాయుడు కూడా ప్రధానిని అభినందించారు. దేశ పురోగతి, శ్రేయస్సు కోసం ప్రధాని మోదీ అంకితభావం, దార్శనిక నాయకత్వానికి ఈ ఘనత ప్రతిబింబమని ఆయన పేర్కొన్నారు. కాగా, సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న 8,930 రోజుల రికార్డును ప్రధాని మోదీ అధిగమించి, భారతదేశంలో అత్యధిక కాలం ప్రభుత్వ అధినేతగా పనిచేసిన నేతగా నిలిచారు.

# హైదరాబాద్ ను మూడు ప్రత్యేక జోన్లుగా విభజిస్తున్నాం

మెట్రో రైలు విస్తరణకు ఎల్ అండ్ టీ సంస్థ ముందుకు రాకపోవడంతో కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వమే రూ.15 వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకుందని, త్వరలోనే మరో 76 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరిస్తామని భరోసా ఇచ్చారు. నగర సుందరీకరణలో భాగంగా మూసీ నది పునరుజ్జీవనంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, డ్రైనేజీ వ్యవస్థను ఆధునికీకరిస్తే మూసీ సుందరీకరణ వేగంగా పూర్తవుతుందని రేవంత్ రెడ్డి వివరించారు. అలాగే 30 వేల ఎకరాల్లో అత్యాధునిక 'ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావులేదని, గతంలో గుజరాత్ అభివృద్ధి కోసం అన్ని పార్టీలు ఎలాగైతే కలిశాయో, హైదరాబాద్ అభివృద్ధి కోసం కూడా ప్రతిపక్షాలు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# అసెంబ్లీ వేదికగా ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పిన మల్లు భట్టి విక్రమార్క

ఉంచుకుని ఈ బకాయిలను మానవతా కోణంలో విడుదల చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రిటైర్మెంట్ ప్రయోజనాలను కూడా గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, వాటిని కూడా త్వరలోనే చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని, అలాగే ఉద్యోగుల కోసం క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కూడా అందజేశామని గుర్తుచేశారు.

# ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా ఇస్తున్నారు: హరీశ్ రావు ఆగ్రహం

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని అన్నారు. ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఒక్క సీజన్‌కే ఇస్తున్నారని ఆరోపించారు. ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. గత రెండు బడ్జెట్‌లలో పెట్టిన పంటల బీమా ఈ బడ్జెట్‌లో మాయమైందని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, రెండు బడ్జెట్‌లలో పెట్టారని గుర్తు చేశారు. కానీ ఒక్కసారి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్‌ను త్వరలో ప్రారంభిస్తామని చెప్పి గత బడ్జెట్‌లో చెప్పి ఈసారి ఆ ప్రస్తావన కూడా తేలేదని విమర్శించారు.

# ట్రంప్‌తో మేం చర్చలు జరపలేదు... చమురు ధరల తగ్గింపు కోసమే ఈ నాటకాలు: ఇరాన్ ప్రకటన

ఇవాళ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఒక ప్రకటన చేశారు. "గత రెండు రోజులుగా ఇరాన్‌తో జరిపిన చర్చలు ఫలప్రదంగా సాగాయి. అందుకే ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలు, ఇతర మౌలిక సదుపాయాలపై దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేయాలని రక్షణ శాఖను ఆదేశించాను. ఈ చర్చల ఫలితాన్ని బట్టి తదుపరి చర్యలు ఉంటాయి" అని ఆయన పేర్కొన్నారు. అయితే, ట్రంప్ ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే ఇరాన్ దీనిపై ఘాటుగా స్పందించింది. అమెరికాతో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎలాంటి సంప్రదింపులు జరగలేదని ఇరాన్ అధికారిక మీడియా వర్గాలు తేల్చిచెప్పాయి. ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ కథనం ప్రకారం.. తమ హెచ్చరికల కారణంగానే ట్రంప్ వెనక్కి తగ్గారని, తన ఓటమిని కప్పిపుచ్చుకోవడానికే చర్చల నాటకం ఆడుతున్నారని ఇరాన్ వర్గాలు ఆరోపించాయి. గతంలో విధించిన 48 గంటల గడువు ముగుస్తుండటంతో ట్రంప్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఒకవైపు చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ చెబుతుండగా, మరోవైపు ఇరాన్ ఖండిస్తుండటంతో గందరగోళం నెలకొంది. మరోవైపు, ట్రంప్ ప్రకటన ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పడిపోయాయి.

# ఏపీపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు..



ఈ ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంయుక్త భాగస్వామ్యంతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. దీని ద్వారా ఏటా 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభించడం అనేది ఈ ప్రాంత యువతకు గొప్ప వరం. ఆంధ్రప్రదేశ్‌పై, మా ఎన్డీయే ప్రభుత్వంపై నమ్మకం ఉంచి ఇంత భారీ పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చినందుకు ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్, సీఈఓ దిలీప్ ఉమెన్‌లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. పర్యావరణ శాఖ మంత్రి హోదాలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. "ఆధునిక సాంకేతికతను ఉపయోగించి కర్బన ఉద్గారాలను (కార్బన్ ఫుట్‌ప్రింట్) పరిమితం చేసేలా ఈ ప్లాంట్‌ను నిర్మిస్తున్నారని తెలుసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్న సంస్థలను మేం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాం" అని వివరించారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని, అవసరమైన అన్ని సహకారాలు అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ, ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, హోం మంత్రి అనిత, ఇతర మంత్రులు, ఎంపీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆ 30 నిమిషాల జూమ్ కాల్ ఏపీ తలరాతనే మార్చేసింది

## మొదటి పేజి తరువాయి

ఈ ప్రాజెక్టు వెనుక ఉన్న తన ప్రయత్నాలను లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "2019 జనవరిలో దావోస్‌లో ఆదిత్య మిట్టల్‌ను కలవడానికి ప్రయత్నించాను. కానీ ఆయన నాకు సమయం ఇవ్వలేదు. అయినా పట్టువదలలేదు. టాటా గ్రూప్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన్ను కలిసి, ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు పెట్టుబడి పెట్టకూడదని అడిగాను. అప్పటికే తాము ఇతర రాష్ట్రాలను పరిశీలిస్తున్నామని ఆయన వినయంగానే అయినా నిక్కచ్చిగా చెప్పారు. అయినా నేను పట్టుదలతో, ఒకవేళ మీ ప్రాజెక్టు అక్కడ కార్యరూపం దాల్చకపోతే, ఆంధ్రప్రదేశ్ మీకోసం సిద్ధంగా ఉంటుందని చెప్పాను. అది కేవలం ఆత్మవిశ్వాసం కాదు, మాకున్న దృఢ సంకల్పం" అని లోకేశ్ వివరించారు. సంవత్సరాలు గడిచాయని, 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తమ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అద్భుత విజయాన్ని అందించి, మరోసారి సేవ చేసే అవకాశం కల్పించారని లోకేశ్ తెలిపారు. "తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క రోజు కూడా వృథా చేయకుండా వేగంగా పనులు ప్రారంభించాం. 2024 సెప్టెంబర్ 22, ఆదివారం రాత్రి 8:30 గంటలకు ఆదిత్య మిట్టల్‌తో నేను చేసిన



30 నిమిషాల జూమ్ కాల్, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును శాశ్వతంగా మార్చివేసిందని నేను నమ్ముతున్నాను. ఆ కాల్ ఫలితంగానే, భారత దేశ చరిత్రలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ పెట్టుబడులలో ఒకదాన్ని మనం సాధించగలిగాం. ఇదే వ్యాపార సౌలభ్యం అంటే.. ఇదే నూతన ఆంధ్రప్రదేశ్" అని లోకేశ్ గర్వంగా ప్రకటించారు. తన పాదయాత్ర అనుభవాన్ని పంచుకుంటూ, "2023లో రాష్ట్రవ్యాప్తంగా 3,132 కిలోమీటర్ల పాదయాత్ర చేశాను. గంగాధర నెల్లూరులో మోహన అనే రోడ్డు పక్కన బజ్జీలు అమ్ముకునే మహిళను కలిశాను. ఆమె గత 30 ఏళ్లుగా అక్కడే బజ్జీలు అమ్ముతూ, భర్తను మద్యానికి కోల్పోయినా, సంపాదించిన ప్రతి రూపాయిని కూడబెట్టి ఇద్దరు పిల్లలను చదివించింది. 'మీకు నేనేం చేయాలి?' అని అడిగితే, 'నాకు సంక్షేమ పథకాలు వద్దు, నా పిల్లలకు ఉద్యోగాలు కల్పించండి, చాలు' అని ఆమె చెప్పిన మాట నా ప్రయాణమంతా నన్ను వెంటాడింది. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని మేం ఇచ్చిన హామీకి ఆ తల్లే స్ఫూర్తి" అని లోకేశ్ భావోద్వేగంగా చెప్పారు. ఈరోజు ఈ భూమిపూజ కార్యక్రమం తనకు చాలా ప్రత్యేకమని, ఆంధ్రప్రదేశ్ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోగలుగుతున్నందుకు గర్వంగా ఉందని అన్నారు. "కఠోర శ్రమ, పట్టుదల, నమ్మకం వల్లే ఇది సాధ్యమైంది. ఇప్పుడు మనం ఇప్పటికే స్థిరపడిన రాష్ట్రాలతో పోటీ పడుతూ, దేశంలోనే నంబర్ వన్ పెట్టుబడుల గమ్యస్థానంగా మారాం. ప్రపంచ స్థాయి కార్పొరేట్లను ఆకర్షించి, రికార్డు సమయంలో భూములు అప్పగించి, ప్రాజెక్టులు ప్రారంభించే మా సామర్థ్యానికి ఈ భూమిపూజే నిదర్శనం. అత్యాధునిక టెక్నాలజీ, హై-గ్రేడ్ స్టీల్ ఉత్పత్తిలో ప్రత్యేకత కలిగిన ఈ స్టీల్ ప్లాంట్ రాష్ట్రానికి వస్తున్న కీలక ప్రాజెక్టుల్లో ఒకటి" అని లోకేశ్ తన ప్రసంగాన్ని ముగించారు.

# 5 రోజులు దాడులు చేయబోమని ట్రంప్ కీలక ప్రకటన

## మొదటి పేజి తరువాయి

ట్రంప్ నిర్ణయంతో ముడిచమురు ధర అమాంతం పడిపోయింది. హర్మూజ్ జలసంధిని తెరవాలంటూ ఇరాన్‌కు విధించిన 48 గంటల డెడ్‌లైన్‌ను ట్రంప్ వాయిదా వేశారు. ఇరాన్‌లోని అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, ఇంధన మౌలిక వసతులపై దాడులను ఐదు రోజుల పాటు నిలిపివేయాలని సైన్యానికి ఆదేశాలు జారీ చేశారు. పశ్చిమాసియాలో తమ మధ్య ఉన్న శత్రుత్వాలకు సమగ్ర పరిష్కారం కనుగొనే దిశగా అమెరికా, ఇరాన్ గత రెండ్రోజులుగా ఫలవంతమైన చర్చలు జరిపాయని తెలియజేశారు. ఈ వారం అంతటా తమ మధ్య లోతైన, సవివరమైన, నిర్మాణాత్మక చర్చలు కొనసాగనున్నాయని పోస్టుచేశారు. సానుకూల వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై జరపాల్సిన అన్ని రకాల సైనిక దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేయాలని యుద్ధ శాఖను ఆదేశించానని పేర్కొన్నారు. అయితే, పూర్తి నిర్ణయం మాత్రం ప్రస్తుతం జరుగుతున్న సమావేశాలు, చర్చల ఫలితాలపై ఆధారపడి ఉంటుందని వివరించారు. ఈ విషయంపై మీరు శ్రద్ధ చూపినందుకు ధన్యవాదాలు అంటూ ట్రంప్ రాసుకొచ్చారు. అటు తమ హెచ్చరికలతో ట్రంప్, భయపడిపోయారని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ప్రకటించింది. యుద్ధం కొనసాగుతుందని స్పష్టం చేసింది. పర్షియన్ గల్ఫ్ అంతటా మైన్‌లు పెడతామని, గల్ఫ్‌లోని విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటామని తాము చేసిన హెచ్చరిక వల్లే ఆయన వెనక్కి తగ్గారని పేర్కొంది. నిర్మాణాత్మక చర్చలు జరిగాయన్న ట్రంప్ వాదనను తిరస్కరించింది. ట్రంప్‌తో ప్రత్యక్షంగా గానీ మధ్యవర్తుల ద్వారా గానీ ఎలాంటి చర్చలు జరగలేదని పేర్కొంది. అటు ఇరాన్ సైన్యం కూడా ట్రంప్‌ను ఎద్దేవా చేసింది. హే ట్రంప్, నిన్ను ఉద్యోగం నుంచి తొలగిస్తున్నామంటూ ఖతమ్ అల్-అన్బియా కేంద్ర ప్రధాన కార్యాలయ ప్రతినిధి ఇబ్రహీం జొల్ఫఘారి ఎగతాళి చేస్తూ ప్రకటన విడుదల చేశారు. ఈ విషయంపై మీరు శ్రద్ధ చూపినందుకు ధన్యవాదాలు అంటూ ట్రంప్ చేసిన పోస్టును ఉటంకిస్తూ జొల్ఫఘారి ఒక వీడియో



క్లిప్ విడుదల చేశారు. మరోవైపు ఇరాన్ విద్యుత్, ఇంధన సదుపాయాలపై దాడులను ఐదు రోజులు వాయిదా వేస్తామని ట్రంప్ ప్రకటన చేయగానే ఇంధన ధరలు అమాంతం పడిపోయాయి. బ్యారెల్ ముడి చమురు ధర 13 శాతం, అంటే సుమారు 17 డాలర్లు తగ్గి 96 డాలర్లకు చేరుకుంది.

# రైతు రుణమాఫీ ప్రతిపాదన- కేంద్రం పరిశీలనలో లేదు

## మొదటి పేజి తరువాయి

ప్రాధాన్య రంగాలకు బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి తగినంత రుణ ప్రవాహం ఉండేలా చూస్తున్నామని లోక్‌సభకు ఇచ్చిన సమాధానంలో తెలిపారు. వీటితోపాటు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకం కింద రైతులకు నేరుగా నగదు బదిలీతో పాటు పంటల బీమా అందిస్తున్నామని పేర్కొన్నారు. మరోవైపు సాయుధ దళాల్లో పని చేస్తూ తీవ్రమైన వైకల్యం సంభవించి సర్వీస్ నుంచి వైదొలగిన సైనికులు పొందే వైకల్య పింఛనుకు ఆదాయపు పన్ను మినహాయింపుపై అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఆ పన్ను మినహాయింపును నిలిపివేయడం లేదని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఇంతకుముందు ఉన్న మినహాయింపు, దాని పరిధిని షరతులతో సహా కొనసాగేలా చూసేందుకే ప్రస్తుత నిబంధనను చేర్చినట్లు ఆమె వివరించారు. "2025 ఆదాయపు పన్ను చట్టం అమల్లోకి రావడంతో 1922 ఆదాయపు పన్ను చట్టానికి సంబంధించిన మినహాయింపు నిబంధనలు అమలులో లేకుండా పోయాయి. అందువల్ల, కొత్త చట్టంలో స్పష్టమైన నిబంధన లేనందున మినయింపు రద్దయి ఉండేది.



అందుకే దానిని కొనసాగించేలా కొత్త నిబంధనను ఇందులో చేర్చాం." అని ఆర్థిక మంత్రి అన్నారు. 2026 జనవరి 31 నాటికి వైకల్యంతో సాయుధ దళాల సర్వీస్ నుంచి పదవీ విరమణ చేసిన సాయుధ దళాల సిబ్బంది సంఖ్య 1,47,263గా ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. వైకల్యం కారణంగా సర్వీస్ తొలగించి పింఛను పొందుతున్న సాయుధ దళాల సిబ్బంది 89,598 మంది అని ఆమె వివరించారు. సాయుధ దళాల్లో సేవలు అందిస్తున్న సిబ్బందికి ఏటా వైద్యపరమైన అర్హత పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఇందులో వ్యాధులు, వైకల్యాలు, గాయాలు, వైద్యపరమైన సమస్యలు ఉన్న సిబ్బందిని గుర్తిస్తారని చెప్పారు. ఆ తర్వాత వారి ఆరోగ్య పరిస్థితి ఆధారంగా వర్గీకరిస్తారని వివరించారు. ఈ వార్షిక వైద్య పరీక్షల్లో సాధారణ శారీరక, వ్యవస్థాగత పరీక్షతో పాటు అనేక ఇతర పరీక్షలు కూడా ఉంటాయన్నారు. ఈ పరీక్షలు ఆయా సర్వీసులో, అధికారి పాత్ర ఆధారంగా వేర్వేరుగా ఉంటాయని ఆమె చెప్పారు. "శాశ్వత వైద్య వర్గీకరణలో ఉన్న సిబ్బంది, ఒకవేళ సైనిక విధుల నిర్వహణకు అనర్హులుగా తేలితే 'ఇన్వాలిడేటింగ్ మెడికల్ బోర్డు' ద్వారా వైద్యపరమైన కారణాలతో సేవ నుంచి తొలగిస్తారు. ఈ ఇన్వాలిడేటింగ్ మెడికల్ బోర్డులు +మీ-2023 నిబంధనలకు అనుగుణంగా సదరు వ్యక్తుల్లోని వైకల్య స్థాయిని అంచనా వేస్తాయి. ఆ వైకల్యానికి సంబంధించిన అర్హతలను ఙు=-2023, +మీ-2023 ప్రకారం సంబంధిత సర్వీస్ ప్రధాన కార్యాలయాలు నిర్ణయిస్తాయి." అని ఆమె తెలిపారు. వైద్య బోర్డులు కేవలం సదరు వ్యక్తి వైద్య పరిస్థితిని, చికిత్సకు అవసరమైన వివిధ ఉద్యోగపరమైన పరిమితులను మాత్రమే నిర్దేశిస్తాయని మంత్రి చెప్పారు.

# ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉండాలి అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

## మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. యుద్ధం వల్ల ప్రజలు ఎదుర్కొంటోన్న ప్రజల సమస్యలను సత్వర పరిష్కారంపై సీఎం చర్చించి ఆదేశాలిచ్చినట్లు వివరించారు. కేంద్ర ఆయిల్ కంపెనీలు, ప్రైవేటు గ్యాస్ సరఫరాదారులతోనూ సీఎం చర్చించారని వెల్లడించారు. గ్యాస్ కొరతను అధిగమించేందుకు చర్యలు : గ్యాస్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని, గ్యాస్ కొరతను అధిగమించేందుకు తీసుకోవాల్సిన పలు చర్యలపై సీఎం దిశానిర్దేశం చేసినట్లు మంత్రి పార్థసారథి వివరించారు. అకాల వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా 9981 హెక్టార్లలో వ్యవసాయ, 1388 హెక్టార్లలో హార్టీకల్చర్ పంటలకు నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేయగా ఈనెల 31 లోపు కలెక్టర్ల ద్వారా పంట నష్టం వివరాలన్నీ సమగ్రంగా ప్రభుత్వానికి చేరాలని సీఎం ఆదేశించినట్లు తెలిపారు. వాట్సప్ గవర్నెన్స్ తో మెరుగైన సేవలు : మొక్క జొన్న



రైతులకు గిట్టుబాటు ధర కల్పన కోసం చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అలాగే కేంద్రం నుంచి నష్ట పరిహారం రాబట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు మంత్రి వివరించారు. వాట్సప్ గవర్నెన్స్ ను ఎక్కువగా వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలందించాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి పార్థసారథి వివరించారు. "యుద్ధం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించాం. ఆయిల్ కంపెనీలు, గ్యాస్ సరఫరాదారులతో సీఎం చర్చించారు. గ్యాస్ ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. గ్యాస్ కొరత అధిగమించేందుకు సీఎం సూచనలు చేశారు. ఇండక్షన్ స్టవ్‌లు వినియోగించాలని సీఎం సూచించారు. ప్రజలు పైప్డ్ గ్యాస్‌కు మారేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కంగారుపడాల్సిన పనిలేదు, అన్ని చర్యలు తీసుకుంటున్నాం. పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం. సుమారు 15 వేల మంది రైతులు నష్టపోయారు. సుమారు 11,500 హెక్టార్లలో పంటనష్టం జరిగింది. ఈనెల 31లోపు పంట నష్టం వివరాలు అందించాలని ఆదేశించాం. రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లకోసం 10 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇళ్లు పొందేందుకు 6.5లక్షల మందికి అర్హత ఉన్నట్లు గుర్తించాం. ఇంటి నిర్మాణ యూనిట్ కాస్ట్ పట్టణాల్లో రూ.2.5 లక్షలు, గ్రామాల్లో రూ.2.39 లక్షలుగా నిర్ణయించాం.

# తమిళనాడులో డీఎంకే కూటమికి 180 సీట్లు- అన్నాడీఎంకే అలయెన్స్ 54 స్థానాలకే పరిమితం

**త్వరలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు- ముమ్మరంగా డీఎంకే, అన్నాడీఎంకే కూటములు, టీవీకే ప్రచారం- ఈ క్రమంలో విపక్ష అన్నాడీఎంకే కూటమికి షాక్ ఇచ్చిన 'అగ్ని న్యూస్ సర్వీస్' సర్వే- డీఎంకేదే అధికారమని అంచనా**

త్వరలో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డీఎంకే కూటమి ప్రభంజనం సృష్టించనుందని చెన్నై కేంద్రంగా పనిచేసే 'అగ్ని న్యూస్ సర్వీస్' అనే సర్వే సంస్థ పేర్కొంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే కూటమి 44.9శాతం ఓట్లను సాధిస్తుందని పేర్కొంది. రాష్ట్రంలోని మొత్తం 234 నియోజకవర్గాల్లో 180 స్థానాలను అధికార కూటమి కైవసం చేసుకునే అవకాశం ఉందని అంచనా వేసింది. విపక్ష అన్నాడీఎంకే కూటమికి మరోసారి ఎదురుదెబ్బ తగలనుందని సర్వే సంస్థ వెల్లడించింది. ఈ కూటమి 38.5శాతం ఓట్లను సాధించి, 54 సీట్లకే పరిమితమయ్యే ఛాన్స్ ఉందని స్పష్టం చేసింది.

### అన్నాడీఎంకేకి షాక్!

అన్నాడీఎంకే కూటమికి ఈ ఎన్నికల్లో చెన్నై రీజియన్‌లో ఎదురుదెబ్బ తగలనున్నట్లు 'అగ్ని న్యూస్ సర్వీస్' అనే సర్వే సంస్థ అంచనా వేసింది. ఆ ప్రాంతంలో ఒక్క సీటు కూడా అన్నాడీఎంకే కూటమి గెలవదని పేర్కొంది. మధ్య తమిళనాడు ప్రాంతంలో పళనస్వామి నేతృత్వంలో కూటమి కేవలం 2 సీట్లు మాత్రమే దక్కించుకుంటుందని వెల్లడించింది. దీంతో అన్నాడీఎంకే కూటమి మరోసారి భారీ ఓటమిని చవిచూసే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

టీవీకే ప్రభావం అంతంతమాత్రమే!

సినీనటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీ ఈ ఎన్నికల్లో అంతంతమాత్రమే ప్రభావితం చూపిస్తుందని సర్వే సంస్థ 'అగ్ని న్యూస్ సర్వీస్' అంచనా వేసింది. 9.7శాతం ఓట్లను టీవీకే సాధిస్తుందని వెల్లడించింది. అలాగే, సీమాన్ నేతృత్వంలోని నామ్ తమిళర్ కచ్చి పార్టీ 4.8శాతం ఓట్ల వాటాను పొందే ఛాన్స్ ఉందని, ఇతర పార్టీలు కలిపి 2.1శాతం ఓట్లను దక్కించుకుంటాయని సర్వే సంస్థ పేర్కొంది. రాబోయే ఎన్నికల్లో టీవీకే అధినేత విజయ్, నామ్ తమిళర్ కచ్చి పార్టీ ప్రధాన సమన్వయకర్త సీమాన్ ఇద్దరూ ఓటమిని చవిచూసే అవకాశం ఉందని అంచనా వేసింది.

### అన్ని ప్రాంతాల్లో డీఎంకే హవా

తమిళనాడులోని అన్ని ప్రాంతాల్లోనూ డీఎంకే కూటమి హవా వీస్తుందని సర్వే సంస్థ పేర్కొంది. దక్షిణ తమిళనాడులో 58 నియోజకవర్గాలకుగానూ డీఎంకే కూటమి 42, మిగతా 16 స్థానాల్లో అన్నాడీఎంకే కూటమి జోరు కనబరుస్తున్నట్లు వెల్లడించింది. మధ్య తమిళనాడులోని 37 నియోజకవర్గాల్లో డీఎంకే కూటమి హవా 35 చోట్ల కనిపిస్తుండగా, అన్నాడీఎంకే కూటమి కేవలం రెండు స్థానాల్లోనే దూకుడు ప్రదర్శిస్తోందని పేర్కొంది. పశ్చిమ తమిళనాడులోని 50 నియోజకవర్గాల్లో డీఎంకే కూటమి 32, అన్నాడీఎంకే అలయెన్స్ 18 స్థానాల్లో ముందంజలో ఉన్నాయని స్పష్టం చేసింది. ఉత్తర తమిళనాడులో డీఎంకే కూటమి 35, అన్నాడీఎంకే కూటమి 17 స్థానాల్లో ఆధిక్యం కనబర్చుతున్నట్లు పేర్కొంది. అలాగే చెన్నై రీజియన్‌లో డీఎంకే కూటమి హవా నడుస్తుందని అంచనా వేసింది.

'టీవీకే నాయకులు కల్పిత ప్రపంచంలో విహరిస్తున్నారు'

తమ సంస్థ సర్వే అంచనాలపై చెన్నై ప్రెస్ క్లబ్‌లో అగ్ని న్యూస్ సర్వీసెస్ సీఈఓ ఆర్. సురేశ్ కుమార్ మాట్లాడారు. టీవీకే నాయకులు



ఒక కల్పిత ప్రపంచంలో విహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. పెరంబూరు నియోజకవర్గంలో విజయ్ ఓటమి పాలవుతారని అన్నారు. ఆయన పోటీ చేసిన రెండో స్థానంలో విజయం సాధిస్తారని అంచనా వేశారు. అలాగే, నామ్ తమిళర్ కట్చి ప్రధాన సమన్వయకర్త సీమాన్ కారైకుడి నియోజకవర్గంలో ఓడిపోతారని వెల్లడించారు.

### 'మహిళా ఓటర్ల మద్దతు డీఎంకే కూటమికే'

"డీఎంకే పాలన పట్ల మహిళలు సంతృప్తిగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో 60 శాతానికి పైగా మహిళా ఓటర్లు డీఎంకే కూటమికి మద్దతు తెలిపే అవకాశం ఉంది. మహిళల కోసం డీఎంకే ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ఎన్నికల్లో గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. 49 శాతం మంది మహిళలు తమిళనాడును ఒక సురక్షితమైన రాష్ట్రంగా భావిస్తున్నారు. కలైంగర్ పథకం కింద డీఎంకే సర్కార్ మహిళకు ఇచ్చిన రూ.5,000 ఆర్థిక సహాయం ఎన్నికల్లో ప్రభావం చూపుతుంది" అని ఆర్.సురేశ్ కుమార్ తెలిపారు. కాగా, 234 స్థానాలున్న తమిళనాడులో ఏప్రిల్ 23న ఒకే దశలో పోలింగ్ జరగనుంది. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో ప్రధాన పోటీ డీఎంకే కూటమి, అన్నాడీఎంకే కూటమి, టీవీకే మధ్యే ఉండే అవకాశం ఉంది.

# భగత్ సింగ్ 95వ వర్ధంతి నిర్వహించిన అఖిలభారత ఐక్య రైతు సంఘం

ఎడపల్లి మార్చ్ 23 వార్త నిర్భయం:

ఎడపల్లి మండల కేంద్రంలోని అఖిలభారత ఐక్య రైతు సంఘం కార్యాలయంలో భగత్ సింగ్ కు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్నతనంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా బ్రిటిష్ వారు ఇండియా నుంచి వైదొలగాలని మా దేశాన్ని మేమే పరిపాలన చేస్తామని పేదల రాజ్యం రావాలని అందరికీ సమానత్వం ఉండాలని షాహిద్ భగత్ సింగ్ తన సహచరులు రాజ్ గురు సుకుదేవ్ మార్చి 23 1931 లో పులి తీయడం జరిగింది 96 సంవత్సరాల వందేళ్లు దాటిన భారత కమ్యూనిస్టు పార్టీ అందించిన గొప్ప త్యాగాలు ఈ నూరేండ్ల పోరాటాల్లో నవ భారత్ నిర్మాణపై జరిగిన నిర్మాణం కై విప్లవ పోరాటంలో అనేక త్యాగాలతో నిజమైన స్వాతంత్రాన్ని సోషల్ రాణి చ లేక పోయాం అందుకే భగత్ సింగ్ నేటికీ యువత యువకులకు పీరానంగా నిలుస్తారు భగత్ సింగ్ అమృతం తర్వాత ప్రపంచ ఆధిపత్యం సామ్రాజవాదులు సృష్టించిన రెండో ప్రపంచ యుద్ధం జర్మనీ ఓడించి ప్రజలను కాపాడటంలో కమ్యూనిస్టుల సోవిత్ పాత్ర గణనీయమైంది అన్నారు. ఇందులో మండల నాయకులు .కాశ రవి .శ్రీపతి మల్లేష్ .సుల్తాన్ సాయిలు. కే హనుమాన్లు .కొండెంగుల సుదర్శన్ కే. గంగారాం . తదితరులు పాల్గొన్నారు



# హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం:మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి

**జడ్చర్ల అంబెడ్కర్ కళాభవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రి**

జడ్చర్ల మార్చి 23 వార్త నిర్భయం తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపట్టిన బడ్జెట్ చూస్తే పండుగ వాతావరణంలో ప్రజల నెత్తిన కుండ వేసినట్లు అయిందని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి విమర్శించారు.మూడోసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన ప్రభుత్వం మూడో బడ్జెట్ లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తారని ఆశలు పెట్టుకున్నారు. కానీ ఆ ఆశలు నిరాశయిందని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల పట్టణ కేంద్రంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కళాభవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీలను అమలు చేస్తారని ప్రజలు అనుకున్నారు. అని మాజీ మంత్రి అన్నారు.కానీ దానికి విడ్డూరంగా బడ్జెట్ ప్రవేశపెట్టారని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అన్నారు.మహిళలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పండుగ తర్వాత గుండు సున్నా, సున్నా బడ్జెట్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మాజీ మంత్రి ధ్వజమెత్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మూడున్నర లక్షల కోట్ల అప్పు చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి పేర్కొన్నారు. తొండి మాటలు మాట్లాడారని గత ప్రభుత్వ బిఆర్ఎస్ హయాంలో 8 వేల లక్షల కోట్ల అప్పు చేసిందని వాటికి సంబంధించిన అప్పు చెల్లిస్తున్నామని అసెంబ్లీలో మాట్లాడడం సరికాదని అబద్ధపు మాటలు మాట్లాడడం దురదృష్టకరమని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. సాక్షాత్తు పార్లమెంట్ లో బిజెపి ఎంపీ అడిగిన ప్రశ్నకు సమాధానంగా గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు ఎంత ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు ఎంత అని ప్రశ్నించగా గతంలో బిఆర్ఎస్ హయాంలో తొమ్మిదిన్నర సంవత్సరాలో రెండు లక్షల 80 వేల కోట్లు మాత్రమే అప్పు చేసిందని పార్లమెంట్ సాక్షిగా వెల్లడించారని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ సాక్షిగా చెప్పిన మాటలను తప్పుదోవ పట్టించడం ఎంతవరకు సమంజసం అని మాజీ మంత్రి ప్రశ్నించారు. పార్లమెంట్ సాక్షిగా వెల్లడించిన లెక్కల ప్రకారం వాస్తవానికి రెండు లక్షల 80 వేల కోట్లు మాత్రమే బిఆర్ఎస్ సమయంలో అప్పు చేసిందని పేర్కొన్నారు, బిఆర్ఎస్ హయాంలో రెండు లక్షల 50 వేల కోట్లతోనే ఆనాటి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మూడున్నర లక్షల కోట్లు అప్పు చేసి రెండున్నర సంవత్సరాలుగా ఏం అభివృద్ధి చేసిందంటే ఏమీ లేదని మాజీ మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు మూడున్నర లక్షల కోట్లు అభివృద్ధి చేయకుండా ఎక్కడ పోయాయని ప్రజలు చర్చించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. అందరూ చర్చించుకుంటున్నారని కాంగ్రెస్ అంటేనే స్కామ్ అని అందరికీ తెలుసు అని డబ్బులన్నీ ఢిల్లీకి పోతున్నాయని ప్రజలకు తెలుసని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అన్నారు. మాది ప్రజా పాలన రైతు పాలన అంటూ కాంగ్రెస్ నాయకులు గప్పాలు కొడతారు తప్ప రైతులకు ప్రజా పాలనలో చేసింది శూన్యమని ఆయన అన్నారు. రైతుబంధు సంవత్సరానికి 15000/- వేలు ఇస్తామని హామీ ఇచ్చారని పట్టాదారుతో పాటు కౌలుదారు కూడా పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీ దిక్కులేదని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత రైతుబంధు మూడుసార్లు ఎగ్గొట్టారని ఈరోజు ఏదో ఎకరాకు రైతుబంధు పడ్డట్లు తెలిసిందని మాజీ మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల ముందు టిఆర్ఎస్ పెట్టిన రైతుబంధు డబ్బులు కాంగ్రెస్ ప్రభుత్వం లేఖ ఇచ్చి ఆపేసింది అని ఆ డబ్బులు లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ప్రజలకు పూర్తి రైతుబంధు చెల్లించిందని ఆ తర్వాత రైతుబంధు దిక్కు లేదని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. అనంతరం రైతుబంధుకు రామ్ రామ్ దళిత బంధుకు జై భీమ్ అని కేసీఆర్ ఎన్నికల కంటే ముందే అన్నట్లు ప్రభుత్వ వైఖరి ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే ఏం జరుగుతదో బ్రహ్మంగారు చెప్పినట్లు కేసీఆర్ చెప్పాడని ఈనాడు అదే జరుగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతుబంధు లేదని రైతులకు 24 గంటలు కరెంటు దిక్కు లేదని ఎక్కడ చూసినా 12 గంటలకు అంటే ఎక్కువ కరెంట్ రైతులకు ఇస్తలేరని ఆయన విమర్శించారు. రైతులకు రైతుబంధు రైతు భీమా ఎరువులు యూరియా నీరు వంటి సరఫరా సరిగా లేక రోడ్లపై వచ్చి మళ్ళీ రైతు ఆత్మహత్యలు మొదలయ్యాయని ఎన్నో ఆత్మహత్యలు రాష్ట్రంలో జరుగుతున్నాయని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అన్నారు. మహిళలకు ఎన్నో మాయమాటలు దొంగ హామీలు ఇచ్చారని మహిళలకు ఇచ్చిన హామీలో ఫ్రీ బస్ తప్ప వేరేది ఏది లేదని తులం బంగారం లేదు, 2500/లేదు స్కూటీ లేదు, 4000 ముసలి వాళ్లకు ఇస్తామన్నారని మహిళకు ఇస్తామని అన్నారని కానీ ఏదీ అమలు కాలేదని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అన్నారు.



ప్రజలు మమ్మల్ని నమ్ముతారు నమ్మి మోసపోతారు అనే విధంగా కాంగ్రెస్ పాలన కొనసాగిస్తుందని .కాంగ్రెస్ పార్టీ ప్రజలను పూర్తిగా మోసం చేసిందని ఆయన అన్నారు. యువకులకు సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని రెండున్నర సంవత్సరంలో 11000 వేల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని మాజీ మంత్రి అన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం లో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసామని కానీ కాంగ్రెస్ పార్టీ వచ్చి నా తర్వాత నియామక పత్రాలు ఇచ్చి మందికి పుట్టిన బిడ్డ తమ బిడ్డ అన్న చందంగా వ్యవహరించిందని ఆ నియామక పత్రాలు ఇచ్చేందుకు పబ్లిక్ మీటింగ్ 50 ఇచ్చిందని ఆయన ఎద్దేవా చేశారు. మొత్తంగా కాంగ్రెస్ హయాంలో 11 వేలు ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఆలోచించాలని రెండున్నర సంవత్సరాల కాలంలో మూడున్నర లక్షల కోట్ల అప్పు అంటే ఏంటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అడ్మినిస్ట్రేషన్ చేయడానికి చేతకా వడం లేదని ప్రభుత్వానికి ఆదాయం ఎలా సమకూర్చాలో ఈ పాలకులకు తెల్వదని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. అడ్మినిస్ట్రేషన్ చేతకాక ప్రభుత్వాన్ని ఎలా నడపాలో తెలియక ఎక్కడ అర్థం కాక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని మాజీ మంత్రి అన్నారు. వందరోజులంటూ హామీలు ఇచ్చి వెయ్యి రోజులకు వచ్చిందని గ్యారెంటీ కార్డులను ఇంటింటికి పంచి మరీ చెప్పారని కానీ దానికి దిక్కు లేదని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ సోనియా గాంధీతో మీటింగ్లు పెట్టి హామీ ఇచ్చారని కానీ అమలుకు నోచుకోవడం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ గల్ యాదయ్య.నాగిరెడ్డి, హాఫీజ్ ఉర్ రెహమాన్, ఇంతియాజ్ కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి, బుక్క మహేష్,లత, నరసింహ యాదవ్, శ్రీనివాస్ యాదవ్,ముఖీద్,ఇష్తేకార్, పెద్ది వేంకటేశ్,సంజీవ్ రెడ్డి,ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు

# సర్దార్ భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో దేశ రక్షణకై పోరాడుదాం

**కా.,తోట జీవన్న, జిల్లా కార్యదర్శి,**

**సిపిఐ (ఎమ్ ఎల్ ) రెడ్ స్టార్,**

పార్వతీపురం మార్చి 23 (వార్త నిర్భయం) భరత మాత బానిస సంకెళ్లు తెశీచడానికి సర్దర్ భగత్ సింగ్, రాజుగురు, సుఖ్ దేవ్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి తోట జీవన్న అన్నారు. పార్వతీపురం పట్టణములో పార్టీ ఆధ్వర్యంలో షహీద్ భగత్ సింగ్ 95 వర్ధంతి సభ నిర్వహించడ మైనది,,ఈ సందర్భంగా మాట్లాడుతూ,భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో కొన్ని పేర్లు కాలానికతీతంగా నిలిచిపోతాయి. అలాంటి అజరా మరమైన వ్యక్తులలో భగత్‌సింగ్ ప్రముఖుడు. చరిత్రలో భగత్‌సింగ్ పేరు ఒక ఉద్వేగం, ఒక ఉత్తేజం. కేవలం 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం ఉరికొయ్యను ముద్దాడిన యువ కిశోరం. ఆయన జీవితకాలం కేవలం 23 సంవత్సరాలే ! అయినప్పటికీ, ఆయన ఆలోచనలు శతాబ్దాలుగా భారత యువతను ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. 1931 మార్చి 23న భగత్‌సింగ్‌ను, ఆయన సహచరులు శివరామ్ రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ను బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తీసింది. ఆ రోజు భారతదేశ చరిత్రలో ఒక విషాద దినం. ప్రతి ఏడాది మార్చి 23న భగత్‌సింగ్ వర్ధంతి (షహీద్ దివస్) సందర్భంగా దేశం ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూనే ఉంటుంది. భగత్‌సింగ్ వీరమరణం పొందిన విప్లవకారుడు మాత్రమే కాదు; ఆయన గొప్ప మేధావి, బహుభాషా కోవిదుడు, నిశితమైన పాఠకుడు, ఆలోచనాపరుడు, రచయిత, సమాజ విశ్లేషకుడు. 'విప్లవం అంటే బాంబులు, తుపాకుల సంస్కృతి కాదు. విప్లవం అంటే మా అర్థం- అన్యాయంపై ఆధారపడిన ప్రస్తుత పరిస్థితుల్లో మార్పు తేవడం' అంటారు భగత్‌సింగ్. ఇది ఆయన ఆలోచనా విధానానికి నిదర్శనం. కులం, మతం, ఆర్థిక అసమానతలు అంతం కావాలని, శ్రమజీవుల రాజ్యం రావాలని ఆయన ఆకాంక్షించారు.భగత్‌సింగ్ జీవితాన్ని పరిశీలిస్తే.. ఆయనలోని దేశభక్తి చిన్నప్పుడే మొలకెత్తిందని తెలుస్తుంది. పంజాబ్‌లోని బంగాలో జన్మించిన భగత్‌సింగ్ కుటుంబం స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న కుటుంబం. ఆయన తండ్రి, మామలు కూడా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడినవారే. చిన్ననాటి నుంచే దేశ స్వాతంత్ర్యం పట్ల ఆయనలో ఒక గాఢమైన అనురక్తి పెరిగింది. 1919లో జరిగిన జలియన్ వాలాబాగ్ ఊచకోత భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని తీవ్రంగా కుదిపేసిన సంఘటన. వేలాది నిరాయుధ ప్రజలపై బ్రిటిష్ సైన్యం కాల్పులు జరపడం యువ భగత్‌సింగ్ మనసును గాఢంగా కలచివేసింది. 1929లో భగత్‌సింగ్, ఆయన సహచరుడు బతుకేశ్వర్ దత్ కలిసి ఢిల్లీలోని సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో బాంబులు విసిరారు. అయితే వారి ఉద్దేశ్యం ఎవరినీ చంపడం కాదు. వారు స్వయంగా చెప్పినట్లుగా 'బహిరంగంగా ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు మాత్రమే'. బాంబులు పేలిన తర్వాత వారు పారిపోలేదు; స్వయంగా లొంగిపోయారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించినది భగత్‌సింగ్ పేల్చిన బాంబులు కాదు, ఆయన పలికించిన 'ఇంక్విలాబ్ జిందాబాద్' అనే నినాదం. ఆ నినాదం నేటికీ భారత యువతకు విప్లవ స్ఫూర్తిగా నిలిచింది. అణచివేతకు గురైన సామాన్యుడి గొంతుకగా నిలిచింది.భగత్‌సింగ్ చిన్నప్పుడే పాఠశాల వదిలి జాతీయ ఉద్యమంలో చేరాడు. ఆయనకు పుస్తకాలు చదవడం మీద అపారమైన ఆసక్తి ఉండేది. జైలులో కూడా ఆయన వందలాది పుస్తకాలు చదివాడు. పంజాబీ, హిందీ, ఉర్దూ, ఆంగ్ల భాషల్లో రాయగలిగే సామర్థ్యం ఆయన సొంతం. రాజకీయాలు, ఆర్థికశాస్త్రం, చరిత్ర, తత్వశాస్త్రంపై ఆయనకు అపారమైన పట్టు ఉండేది. ఉరితీసే కొద్ది నిమిషాల ముందు కూడా క్లారాజెట్కిన్ రాసిన 'రెమినిసెన్స్ ఆఫ్ లెనిన్' అన్న పుస్తకాన్ని చదువుతూ వున్నారని, జైలు అధికారులు వచ్చి ఉరి తీసే సమయం అయిందని చెప్పినప్పుడు, 'ఆగండి.. ఒక విప్లవ కారుడు మరో విప్లవకారుడితో మాట్లాడుతున్నాడు' అని చెప్పి, ఆ పుస్తకం చదవడం పూర్తిచేసి, గాలిలోకి విసిరేసినట్లు చెబుతుంటారు. ఇది ఆయన జ్ఞానతృష్ణకు నిదర్శనం. నాస్తికత్వం : జైలు గోడల మధ్య ఆయన రాసిన 'నేను నాస్తికుడిని ఎందుకు?' అనే వ్యాసం ఆయన మేధో పరిపక్వతకు అద్దం పడుతుంది. లాలా లజపతిరాయ్ స్థాపించిన 'ది పీపుల్' పత్రికలో మొదట ఈ వ్యాసం ప్రచురితమైంది. మతం పేరుతో జరిగే దోపిడీని, మూఢనమ్మకాలను ఆయన ఈ వ్యాసంలో తీవ్రంగా వ్యతిరేకించారు.కళాశాల రోజుల్లో ఆయన నాటకాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ముఖ్యంగా 'రాణా ప్రతాప్', 'చంద్రగుప్త' వంటి నాటకాల్లో నటించి, దేశభక్తిని చాటారు. మరణం కళ్ల ముందు కనిపిస్తున్నా రవ్వంతైనా చలించకుండా నవ్వుతూ ఉరికొయ్యను ముద్దాడటం సామాన్యమైన విషయం కాదు. అది కేవలం దేశం పట్ల ఉన్న అచంచలమైన ప్రేమ వల్లనే సాధ్యమైంది. ప్రస్తుత ప్రపంచంలో సామ్రాజ్యవాదం రూపం మార్చుకుంది. ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, అవినీతి రూపంలో దేశం అంతర్గత సవాళ్లను ఎదుర్కొంటోంది. ఇలాంటి తరుణంలో భగత్‌సింగ్ జీవితం యువతకు ఒక గొప్ప సందేశం. ఆయన చూపించిన ధైర్యం, నిబద్ధత, త్యాగం



నేటి తరానికి కూడా ప్రేరణ. యువత కేవలం దేశభక్తి నినాదాలు చేయడం మాత్రమే కాదు; సమాజంలో అన్యాయం జరిగితే ప్రశ్నించేతత్వాన్నీ అలవర్చుకోవాలి. అవినీతి, అసమానత, అజ్ఞానం వంటి సమస్యలను ఎదుర్కొనే బాధ్యత యువతపై ఉందని ఆయన నమ్మాడు. భగత్‌సింగ్ చెప్పిన 'సమ సమాజ స్థాపన' భావన ఎంతో కీలకం. కేవలం రాజకీయ స్వాతంత్ర్యం మాత్రమే సరిపోదని, ప్రతి పౌరుడికి ఆర్థిక స్వేచ్ఛ, తిండి, గూడు దొరికినప్పుడే అసలైన స్వరాజ్యం అని ఆయన నమ్మారు. మతం ప్రాతిపదికన దేశం విడిపోకూడదని ఆయన కోరు కున్నారు. మత రాజకీయాల వల్ల అభివృద్ధి కుంటు పడుతుందని, సమాజంలో అసమానతలను, అన్యాయాలను ప్రోత్సహి స్తుందని ఆయన ఆనాడే పేర్కొన్నారు.భగత్‌సింగ్ ఒక ఆలోచన, ఒక విప్లవం, ఒక త్యాగం. అందుకే ఆయన పేరు వింటే ఇప్పటికీ యువత హృదయాల్లో ఉత్సాహం ఎగసిపడు తుంది. ఆయన చూపించిన ధైర్యం, త్యాగం, సామాజిక న్యాయం పట్ల ఉన్న నిబద్ధత నేటి యువతకు మార్గదర్శకం. ఆయనిచ్చిన 'ఇంక్విలాబ్ జిందాబాద్' నినాదం కేవలం ఒక ఉద్యమ నినాదం మాత్రమే కాదు; అది న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ కోసం ఎప్పటికీ కొనసాగాల్సిన పోరాటానికి ప్రతీక. ఆయనను ఒక ఫొటోకో, ఒక విగ్రహానికో పరిమితం చేయలేం. మన రక్తంలో ప్రవహించే ధైర్యం, మన మెదడులో మెదిలే ఆలోచన భగత్‌సింగ్ కావాలి. అందుకే భగత్‌సింగ్ వర్ధంతి రోజున ఆయనను స్మరించుకోవడం కాకుండా ఆయన ఆలోచనలను జీవితంలో ఆచరించడం మనందరి బాధ్యత. అదే నిజమైన దేశభక్తి, అదే నిజమైన నివాళి. 'నేను చనిపోవచ్చు, కానీ నా ఆలోచనలు చావవు. అవి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని పాతాళానికి తొక్కుతాయి' అన్న ఆయన మాటలు అక్షర సత్యాలు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆ విప్లవ వీరుడికి ఘన నివాళులు అర్పిస్తూ.. ఆయన ఆశయ సాధనలో భాగస్వాములవుదాం.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్ ఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యవర్గ సభ్యులు గుజ్జు జనార్దన్, గరుగుబిల్లి సూరయ్య, బిడ్డిక రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు,,,

# మహిళ సమాఖ్య భవన నిర్మాణం కోసం భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ నిరడి జ్యోతి రవికుమార్





ఎడపల్లి మార్చ్ 23 వార్త నిర్భయం : ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో మహిళ గ్రూప్ సభ్యులకు కోసం దాదాపు పది లక్షల వ్యయంతో మహిళా సమైక్య భవన నిర్మాణం కోసం భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరడి జ్యోతి రవికుమార్ మాట్లాడుతూ గ్రామ సమాఖ్య భవనము కోసము నిధులు విడుదల చేసిన ప్రభుత్వ సలహాదారులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు గ్రామ కార్యదర్శి ఉప సర్పంచ్ జక్కు పూజిత మరియు వార్డ్ నెంబర్లు కాంగ్రెస్ నాయకులు సుంకరి సుదర్శన్ కట్ట సుధాకర్ కుల సుధాకర్ కట్ట చిన్న లక్ష్మయ్య గ్రామ వి డి సి అధ్యక్షులు భజనల గంగారం గ్రామ విడిసి కార్యదర్శి లక్ష్మీనారాయణ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# తమకు న్యాయం చేయాలని అంబేద్కర్ ప్రజాభవన్లో ఫిర్యాదు చేసిన మండ్ల వెంకటమ్మ

జడ్చర్ల మార్చి 23 వార్త నిర్భయం

మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం శిఖర్ గాని పల్లి గ్రామానికి చెందిన మండ్ల వెంకటమ్మ గత కొన్ని సంవత్సరాలుగా తమకు న్యాయం చేయాలని కోరుతూ హైదరాబాద్ అంబెడ్కర్ ప్రజా భవన్ లో డిజిపి కార్యాలయనికి సోమవారం ఫిర్యాదు చేశారు.ఈ నేపథ్యంలో మండ్ల వేంకటమ్మ ఫిర్యాదు మేరకు జడ్చర్ల మండల పరిధిలోని శిఖర్ గాని పల్లి గ్రామంలో తమకు వంశపారంపర్యంగా వచ్చిన ఆస్తి భూమి శిఖర్ గాని పల్లి గ్రామంలో సర్వే నంబర్ 909 రెండు ఎకరాల 14 గుంటలు భూమి,908 రెండు ఎకరాల 9 గుంటలు భూమి వున్నదని ఇట్టి భూమి కబ్జా కు కొందరు తమ పక్క పాలివాళ్ళు నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చంపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 15 వ తేదీ నుంచి తమ పొలంలో భూకబ్జా దారులు చొరబడి తనను కొట్టి వాటర్ పైప్ లైన్ విరగ్గొట్టి కింద దొబ్బి కొట్టారని మండ్ల వేంకటమ్మ పేర్కొన్నారు.ఈ సందర్భంగా తనకు ప్రాణహాని ఉందని కాపాడాలని కోరుతున్నానని అన్నారు,



# బీసీలకు నమ్మకద్రోహం చేసిన కాంగ్రెస్ పార్టీ.

**బడ్జెట్ కేవలం అంకెల గారడి మాత్రమే విమర్శలు.**

**దొరల అహంకారాన్ని అణిచి బీసీల రాజ్యాధికారం సాధించుకుందాం.**

**బీసీలకు బడ్జెట్ లో మొండి చెయ్యి చేసిన రెడ్డి సర్కార్ పై అగ్రహం.**

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిరసనలు**

**డాక్టర్ "అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత.**

**వనపర్తి జిల్లా టిఆర్పి యూత్ అధ్యక్షులు జి. రవికుమార్.**



వనపర్తి బ్యూరో మార్చి 23 (వార్త నిర్భయం)

రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని,ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా బీసీలకు నమ్మకద్రోహం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై వనపర్తి జిల్లా టిఆర్పి యూత్ అధ్యక్షులు జి.రవికుమార్ విమర్శలు చేశారు.ఈ మేరకు బడ్జెట్ లో బీసీలకు జరిగిన మోసంపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో మండలం మరియు జిల్లా వ్యాప్తంగా నిరసనలతో ధర్నా కార్యక్రమం విజయవంతం చేశారు.ఈ సందర్భంగా టిఆర్పి జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్.. మాట్లాడుతూ.. 42శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేస్తామని,రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ హామీలను అమలు చేయకపోవడంతో ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ప్రస్తుత బడ్జెట్ కేవలం అంకెల గారడి మాత్రమేనని,ఇది బీసీల సంక్షేమం కోసం కాకుండా కేవలం ఓసీల దోపిడీ కోసం రూపొందించిన బడ్జెట్ అన్ని మండిపడ్డారు.బీసీలను నమ్మించి గొంతు కోస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గద్దె దించి తీన్మార్ మల్లన్న సారథ్యంలో రాజ్యాధికారం సాధించే వరకు పోరాటం ఆపేదిలేదని స్పష్టం చేశారు.42శాతం రిజర్వేషన్ అమలుచేసి 9వ షెడ్యూల్ లో పొందుపరచాలని,బీసీ సబ్ ప్లాన్ అమలుపరిచి చట్టబద్దత కల్పించాలని,ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.అంతే కాకుండా శాసన మండలి సభ్యుల ఆమోదం లేకుండా దొంగతనంగా ఖర్చు చేసిన కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని పక్కదారిపట్టించిన వారిపై చట్టపరమైన చర్యలను తీసుకోవాలని కోరారు.రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించి ప్రజా ధనాన్ని లూటి చేసేందుకు సహకరించిన వారిపై విచారణ చేపట్టి,వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో సుమారు 60 శాతం జనాభా ఉన్న బీసీలకు బడ్జెట్‌లో కేవలం 6 శాతం నిధులు మాత్రమే కేటాయించగా, తక్కువ శాతం ఉన్న వర్గాల చేతిలో అధిక శాతం బడ్జెట్ ఉండటం సామాజిక న్యాయానికి విరుద్ధమని వారు ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, యూత్ నాయకులు,అభిమానులు మరియు ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దూలపల్లి అటవీ అకాడమీలో ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవ వేడుకలు..

వరంగల్. ప్రతినిధి మర్చి 23 (వార్త నిర్భయం) తెలంగాణ అటవీ అకాడమీలో ప్రపంచ అటవీ దినోత్సవ వేడుకలను దూలపల్లి లో ఘనంగా నిర్వహించారు. అకాడమీ డైరెక్టర్ ప్రియాంక వర్గీస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక విభాగం ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, అటవీ దళాల ముఖ్య సంరక్షణాధికారిణి డా. సీ. సువర్ణ, రాజా బహదూర్ వెంకట రామరెడ్డి పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అడవుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, అవి మన జీవనానికి పునాదిగా పేర్కొన్నారు. గాలి, నీరు, ఆహారం, జీవరాశులన్నీ ప్రకృతిపైనే ఆధారపడి ఉన్నాయన్నారు. "వృక్షో రక్షతి రక్షితః" అనే సూక్తిని ఉటంకిస్తూ చెట్లను కాపాడితేనే మన భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని తెలిపారు. పట్టణీకరణ, పరిశ్రమల విస్తరణ కారణంగా అడవులు తగ్గిపోతుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, వాతావరణ మార్పులు, నీటి కొరత వంటి సమస్యలు పెరుగుతున్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం వనమహోత్సవం ద్వారా



విస్తృతంగా మొక్కలు నాటుతోందని, వాటి సంరక్షణపై కూడా సమానంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంటికి ఒక మొక్క, ప్రతి కుటుంబం ఒక చెట్టు పెంచాలని పిలుపునిచ్చారు. అటవీ దళాల ముఖ్య సంరక్షణాధికారిణి డా. సువర్ణ మాట్లాడుతూ అడవులు మానవ జీవితానికి విడదీయలేని భాగమని, మన మనుగడకు అవే జీవనాధారమన్నారు. సహజ అడవులను సృష్టించాలంటే వందల సంవత్సరాలు పడుతుందని, అవి ప్రకృతి ఇచ్చిన అమూల్య వరమని తెలిపారు. అగ్నిప్రమాదాలు, వన్యప్రాణుల ముప్పు, ఆక్రమణల మధ్య అడవులను కాపాడటం పెద్ద సవాల్‌గా



మారిందన్నారు. అడవుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని, అటవీ సిబ్బంది అహర్నిశలు కష్టపడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్ మాట్లాడుతూ అడవులు పర్యావరణ సమతుల్యతకు కీలకమని తెలిపారు. అడవుల సంరక్షణలో ఫ్రంట్‌లైన్ సిబ్బంది చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ (వైల్డ్‌లైఫ్) వినయ్ కుమార్, పీసీసీఎఫ్ (డెవలప్‌మెంట్) రత్నాకర్ జౌహరి, సీసీఎఫ్ (అడ్మిన్) ఎస్.జే. ఆశ, సీసీఎఫ్ (క్యాంప్) క్షితిజ, అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ రేఖాభాను, గంగిరెడ్డి తదితర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ముందుస్తూ అక్రమ అరెస్టులు

సూర్యాపేట బ్యూరో మార్చి 23 వార్త నిర్భయం

ఈరోజు భారతీయ జనతా పార్టీ నాయకులను సూర్యాపేట పట్టణంలో బిజెపి నాయకులు అసెంబ్లీ ముట్టడికి హైదరాబాదు కుపోకుండా ఈరోజు తెల్లవారుజామున 5 గంటలకు ముందుస్తూగా పోలీసులు అక్రమంగా అరెస్టులు చేయడం జరిగింది. ఎన్నికల ముందు అనేక అలివి గాని హామీలను 6 గ్యారంటీలు 420 హామీలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చి ప్రజల ఓట్లు వేసుకొని అన్ని వర్గాలను మోసం చేసి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల పైన అయినా కూడా ఏ ఒక్క గ్యారెంటీ ఏ ఒక్క హామీ నెరవేర్చక ఉండటంవల్ల భారతీయ జనతా పార్టీ గత వారం రోజుల్లో రాష్ట్రం మొత్తంలో అన్ని కలెక్టరేట్ల ముందు మండల ఆఫీసుల ముందు ధర్నాలు చేసి హామీలను నెరవేర్చాలని మెమొరండాలి ఇవ్వడం జరిగింది. అయినా కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వివరిస్తూ ఉన్నది మూడు రోజుల క్రితం అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయడానికి బడ్జెట్లో కేటాయింపులు చేయలేదని బిజెపి రాష్ట్ర శాఖ బడ్జెట్ సమావేశాల చర్చలో భాగంగా ఈరోజు ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపించడానికి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని పిలుపునివ్వడం జరిగింది. ఇందులో భాగంగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి హైదరాబాద్కు బిజెపి నాయకులు వెళ్లకుండా పోలీసు వారు అడ్డుకొని తెల్లవారుజామున ఐదు గంటలకే అందుబాటులో ఉన్న నాయకులను అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని, అరెస్టులతో మా ఉద్యమాన్ని ఆపలేరని, మీరు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పైన ప్రజలను కలుపుకొని ఉద్యమాలు, పోరాటాలు చేసి మెడలు వంచైనా హామీలను అమలు చేయిస్తామని, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చలమల్ల నర్సింహా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు గత 2 బడ్జెట్లలో 23 వేల కోట్లు కేటాయించి నామమాత్రంగా 5000 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఈ సంవత్సరం బడ్జెట్లో బీసీలకు 13 వేల కోట్ల బడ్జెట్ చూపడం వట్టి బూటకం మాత్రమే, బడ్జెట్ లెక్కలన్నీ కూడా తెల్ల కాగితాల మీద నల్ల గీతలు పెట్టి ప్రజలను అంకెల గారడితో మోసం చేయడం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు బూటకపు హామీలు అభయ హస్తం పేరుతో 6 గ్యారంటీలు 420 హామీలు ఈ విధంగా ఇవ్వడం జరిగింది. రైతులకు పూర్తి రుణమాఫీ చేస్తానని, రైతు భరోసా 10వేల నుండి 15000 ఇస్తానని, కౌలు రైతులకు పదివేల రూపాయలు ఇస్తానని, మహిళలకు 2500 ప్రతినెల ఇస్తానని, వికలాంగులకు 4000 పెన్షన్ ను 6000 చేస్తానని, ఆడపిల్లల పెండ్లిలకు లక్ష రూపాయలు ఒక తులం బంగారం ఇస్తానని, వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు గీత చేనేత వృత్తుల వారికి 2000 నుండి 4000 పెన్షన్ ఇస్తానని, నిరుద్యోగుల భృతి 3000 ఇస్తానని, నిరుద్యోగులకు కూడా సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తా జాబు క్యాలెండర్ విడుదల చేస్తానని, నిరుద్యోగులకు ఐదు లక్షల గ్యారెంటీ కార్డు ఇస్తానని, ఉద్యోగుల పెండింగ్ లో ఉన్న పి ఆర్ సి ని వెంటనే విడుదల చేస్తానని, చదువుకునే బాలికలకు స్కూటీలు లాప్టాప్



లు ఇస్తానని, బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని ఇలా చెప్పుకుంటూ పోతే వందల హామీలు నోటికొచ్చినట్టు ప్రజలకు ఇచ్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ఓడ దాటిన దాకా ఓడ మల్లయ్య ఓడ దాటిన తర్వాత బోడ మల్లయ్య అన్న చందంగా ఈ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను దగా మోసం చేసి గ్యారెంటీ పత్రాలు కూడా ఇచ్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు మొండి చేయి చూపించి మోసం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చ కుంటే వెంటనే సీఎం గద్దె దిగిపోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చలమల్ల నర్సింహా కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో అరెస్ట్ అయిన వారు జిల్లా ప్రధాన కార్యదర్శి దోసకాయల పని నాయుడు, జిల్లా నాయకులు పోలగాని ధనుంజయ గౌడ్, ఆకార పరిపూర్ణ చారి, నిమ్మల లవన్, యార్లగడ్డ రామారావు, నిమ్మల పురుషోత్తం, ఎస్ కే పటాన్ పాషా, ఎలుగురు రామ్మూర్తి గౌడ్ లు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి  కి ఘన సన్మానం

**ఎమ్మార్పీఎస్ లో 20 సంవత్సరాల అనుభవం**

**అనేక రకాల ఉద్యమాలలో పాల్గొని ప్రజా సమస్యలు పరిష్కారం**

వనపర్తి బ్యూరో మార్చి 23 (వార్త నిర్భయం)

దళిత ఉద్యమ నేత, ఉన్నత విద్యావంతుడు, చురుకైన నాయకుడు, దండోరా ఉద్యమంలో రెండు దశాబ్దాలకు పైగా పోరాటాలు చేసి ఎస్సీ వర్గీకరణ సాధన ఉద్యమంలో మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో చురుకుగా పాల్గొన్నారు. కొల్ల వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో ఆయన సేవలను గుర్తించి వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమించినందుకు మాదిగ ఉద్యోగుల సంఘం దళిత సంఘాల నాయకులు బీసీ సంఘాల నాయకులుఘనంగా పాలిటెక్నిక్లలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో దండోరా ఉద్యమ నేత గంధం గట్టయ్య మాదిగ, ఎస్సీ ఎస్టీ మైనార్టీ రాష్ట్ర జేఏసీ కన్వీనర్ గంధము నాగరాజు,మాదిగ ఉద్యోగుల సంఘం



నాయకులు తగవుల వెంకటస్వామి, తెలంగాణ జేఏసీ చైర్మన్ రాజారాం ప్రకాష్, మలి దేశ తెలంగాణ ఉద్యమ నాయకులు దేవన్న నాయుడు, దళిత నాయకులు శివశంకర్, పాత్రికేయులు దశరథం, హుస్సేన్, ఉద్యోగుల నాయకులు చంద్రశేఖర్తదితరులు పాల్గొన్నారు,

# సెట్‌లో మెరిసిన  ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు..

నాగర్ కర్నూల్ ప్రతినిధి మార్చి 23 (వార్తా నిర్భయం)

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ముగ్గురు అధ్యాపకులు టీజీ సెట్‌లో అర్హత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. లైఫ్ సైన్స్ విభాగానికి చెందిన బాదం నరేష్, ఇంగ్లీష్ విభాగానికి చెందిన ఎత్తం రమ్య రెడ్డి అలాగే కంప్యూటర్ సైన్స్ విభాగంలో టీఎస్కేసీ మెంటర్‌గా పనిచేస్తున్న రామకృష్ణ టీజీ సెట్  పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. ఒకేసారి ముగ్గురు అధ్యాపకులు స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్‌లో అర్హత సాధించడంతో కళాశాలలో ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా విద్యార్థుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి, టీజీ సెట్ ఉత్తీర్ణులైన అధ్యాపకుల కృషిని కొనియాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. అనంతరం వారిని శాలువా మరియు పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏఓ మహమ్మద్ ఇర్ఫాన్ అధ్యాపకులు అంజయ్య, వనిత, కోదండరాములు, రామకృష్ణ, దశరథ, ముజఫర్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ త్యాగం భావి పోరాటాలకు స్ఫూర్తి.

**- సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్**


వనపర్తి బ్యూరో మార్చి 23 (వార్త నిర్భయం)

దేశ స్వాతంత్రం కోసం ఉరికొయ్యని ముద్దాడిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల త్యాగం భావి పోరాటాలకు స్ఫూర్తిగా తీసుకోవాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ అన్నారు. సోమవారం సాయంత్రం సిపిఐ ఆఫీసులో అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాట్లాడుతూ.. పార్లమెంటులో పొగ బాంబులు విసిరి భారతీయుల స్వాతంత్ర ఆకాంక్షను భగత్ సింగ్ ఎలుగెత్తి చాటారన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినదించి తెల్లవారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించారన్నారు. ఆయన మరణం స్వాతంత్ర ఆకాంక్షను దేశం నలువైపులా పాకిందన్నారు. దేశం కోసం ప్రాణాలకు లెక్క చేయని ఆయన దేశభక్తి త్యాగం నేటి యువతరానికి ఆదర్శం కావాలన్నారు. స్వాతంత్ర్యం అంటే అధికార మార్పిడి కాదని అందరికీ విద్యా వైద్యం ఉద్యోగము స్వేచ్ఛ సమ సమాజం అని నినదించాలని పాలకుల వైఫల్యం వల్ల అవి నేటికి నెరవేరలేదన్నారు. పాలకులు దేశ సంపదను పేదల కష్టాన్ని సంపన్నులకు దోచిపెడుతున్నారని అవినీతి అక్రమాలు పిచ్చ పెరిగాయని ఫలితంగా యువత నిరాశతో పెడదారి పడుతున్నారన్నారు. యువశక్తిని ఉపయోగించుకునేందుకు అవినీతి అవిద్యకు వ్యతిరేకంగా యువత పోరాడాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, భువన




నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమన్న, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కో కన్వీనర్, డి హెచ్ పి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్ శిరీష జ్యోతి సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల పరిమిషన్ల కొరకు ముడుపులు చెల్లించుకోవాలా?


Government of Telangana
Tahsildar & Jt. Sub Registrar Office, Chinnambavi ,Wanaparthy

Undertaking to be filed by Pattadar

I do hereby solemnly affirm and state as follows:
I intend to convert following land(s) from Agriculture to Non Agricultural use:

Village: Dagadapalle

| Survey Number and Sub Division No. | Extent for Conversion (Ac. Gts.) |
| --- | --- |
| 470ప/1 | 0.0650 |
| Total | 0.0650 |

1. The said property is not Forest, Endowment, Wakf or Government property. The transfer of the property is not prohibited under Section 22A of Registration Act, 1908.
2. There is no court order or injunction restraining to mortgage of the said land.
3. The proposed property mortgage is not in contravention of the following laws:
   - The Telangana Land Reforms (Ceiling on Agricultural Holdings) Act, 1973.
   - The Telangana Scheduled Area Land Transfer Regulation, 1970.
4. That the land in not in FTL.
5. Will not take any measures that affects water courses, FTL of tanks, or deviate from zonal regulations.
6. Will not claim title based on conversion proceedings.
7. The Land is not under litigation/dispute.
8. I am aware that there is some discrepancy in area of sub-divisions of 470ప/1 survey number. I have satisfied myself about the area as per ground position.

Declaration

I have carefully read and understood / clearly been made aware of the above contents and. I declare that the particulars furnished above are true. I will be liable for criminal and civil action, if it is proved otherwise at any point of time.

Place Dagadapalle
Date 10/02/2025

Name ఉడతల రాముడు
S/O పెంటయ్య
R/o Village Dagadapalle
Mandal Chinnambavi
PPB No. T04030020700



చిన్నంబావి మార్చ్ 23, వార్త నిర్భయం.

చిన్నబావి మండల పరిధిలోని దగడపల్లి గ్రామంలో పంచాయతీ  సెక్రటరీ ఆగడాలకు అంతులేకుండా పోయింది ముడుపులు  ముడుతే కానీ పర్మిషన్లు ఇవ్వనంటూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడు అదేవిధంగా గవర్నమెంట్ స్థలాలు అని కూడా చూడకుండా పర్మిషన్లు ఇస్తున్నాడు పైన ఉన్న అధికారులు చూసి చూడనట్టు ఉంటున్నారు. అదేవిదంగా ఆదేగ్రామంలో ఉడతల రాముడు సన్నాఫ్ పెంటయ్యా  పట్టా పొలం నుండి 6 గుంటల పొలాన్ని  నాలా పర్మిషన్ కొరకు అప్లై చేసుకుని పర్మిషన్ తెచ్చుకుంటే ఇప్పుడు ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ ఇవ్వడం లేదు. పర్మిషన్ కొరకు సంవత్సరం నుంచి ఎంపీడీవో ఆఫీస్ మరియు ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న అతనికి పర్మిషన్ రాదు అంటూ కారణం చెప్పకుండా నిరాకరించారు.  అతనికి తన ఇంటి పర్మిషన్ అయిన ఇప్పించండి లేదా తన పొలాన్ని తనకు వచ్చే విధంగా చేయమని బాధితుడు మొరపెట్టుకుంటున్నాడు.

# పాలెంలో మెగా వైద్య శిబిరం

## పాలెం వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక.



నాగర్ కర్నూల్ ప్రతినిధి. మార్చి 23 (వార్తా నిర్ణయం) నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలఈనెల 25వ తేదీలలో పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్పెషలిస్ట్ వైద్యులచే ఉచితంగా మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు స్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక  తెలియజేశారుఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ నిపుణులైన డాక్టర్లు గ్రామాలకు వచ్చి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినప్పుడు ప్రజలు నిపుణులైన వైద్యుల సలహాలు సూచనలు  ; ట్రీట్మెంట్ తీసుకొని ఆరోగ్యకరమైన జీవితం గడపాలని తెలియజేశారుఠ25 జరిగే వైద్య శిబిరం నందు స్త్రీ వైద్య నిపుణులు చిన్న పిల్లల వైద్య నిపుణులు ఎముకలు /కీళ్ల వైద్య నిపుణులు దంత వైద్య నిపుణులు కంటి వైద్య నిపుణులు మరియు జనరల్ ఫిజీషియన్ మొదలగు డాక్టర్లు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాధారణ ఆస్పత్రి నుంచి వచ్చి క్యాంపును నిర్వహిస్తున్నారు కాబట్టి బిజినపల్లి మండల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ప్రియాంక సూచించారు

# సూర్యాపేటలో వరుస చోరీలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్..




సూర్యాపేట బ్యూరో మార్చి  23 వార్త నిర్భయం సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్ చేశారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.గుండె శ్రీకాంత్ తండ్రి శ్రీను పెయింటింగ్ వర్క్,అన్నాదురై నగర్ మార్చి శనివారం రాత్రి  సూర్యాపేట పట్టణములోని సాయినగర్ నందు గల తూఖ్క నాగేశ్వరరావు ఇంటిలో  దొంగతనం జరిగి,సుమారు 03 తులాల బంగారం,సుమారు 20 తులాల వెండి వస్తువులు మరియు 1000 రూపాయల నగదు పోయినదనే ఫిర్యాదు మేరకు ఎస్ ఐ ఏడుకొండలు కేసు నమోదు చేసి, నిందితుడిని పట్టుకొని అతనివద్ద బంగారం, వెండి, నగదును రికవరీ చేసారు. నిందితుడు గత కొద్దిరోజులుగా చెడు అలవాటులకు, మద్యం తాగుటకు అలవాటుపడి సూర్యాపేట పట్టణములోని సాయినగర్ గల తూఖ్క నాగేశ్వరరావు ఇంటిలో దొంగతనం చేసినట్లుగా, అలాగే గత ఫిబ్రవరి నెలలో కోర్ట్ ఆవరణలో గల ఏసీ లకు ఉన్న కాఫర్ వైరును దొంగిలించినట్లుగా అంగీకరించాడు. అలాగే అతనిపై గతంలో కూడా పాత దొంగతనం కేసులు ఉన్నట్లుగా అంగీకరించాడు. నేరస్తుడి వద్ద, 03 తులాల బంగారము, సుమారు 20 తులాల వెండి వస్తువులు మరియు 1000 రూపాయల నగదు మరియు కోర్ట్ నందు దొంగిలించిన ప్రాపర్టీ అంతయు రికవరీ చేసి,సోమవారం రిమాండ్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఐడి పార్టీ శ్రీరాములు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి పెద్దపీట




సూర్యాపేట బ్యూరో మార్చి23 వార్త నిర్భయం

సూర్యాపేట: కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని 44వార్డు కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్ లు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 44 వార్డులో కౌసర్ మజీద్ ప్రెసిడెంట్ కాజా ఇస్రార్ అహ్మద్ ఆధ్వర్యంలో  తోపాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లింలకు సంక్షేమ ఫలాలు అందించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. గత ప్రభుత్వాలు మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మైనార్టీల పక్షపాతి అని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన 4 శాతం రిజర్వేషన్ల వల్ల నేడు ఎంతోమంది ముస్లిం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగ రంగాల్లో రాణిస్తున్నారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మన్సూర్, ఖదీర్, సోనీ, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.